# రంగు లేని బంగారం

నింగి నుంచి నేలకు చినుకుల సందేశం వర్షం
వంగి నేల చూసుకున్నా అలలు కదులుతాయేమో
అనంత ప్రశాంతంగా నదీతీరం.

పతనంలో కూడా ఎనలేని చైతన్యం ఉందని
ధాటిగా చెప్పే జలపాతం.

దిగంతాల నుండి ముంచెత్తేలా పరిగెత్తుకొచ్చి
పాదాలకు గిలిగింతలు పెట్టి జారుకునే సాగరం

మనకు ప్రకృతి ప్రియాయాచితంగా ప్రసాదించిన ఈ
వరాలన్నింటిలోనూ ఉమ్మడి సొగసుకు
పేరొకటే ....... నీరు.

— వి. అలేఖిక
IInd B.A (HEP)

Scanned with OKEN Scanner

# నిరీక్షణ

ఘడియైనా సడి ఆపని గడియారంలా...
క్షణమైనా అలుపెరగని అవనిలా...
నిమిషమైనా నిలువలేని మనసులా...
అనుక్షణం సవ్వడి చేసే హృదయ స్పందనలా...
సదా మీ మధుర స్మృతులను నెమరువేస్తూ...
నీకై నిరీక్షిస్తున్నా...

- కె. దుర్గా భవాని
IInd B.A [HEP]

Scanned with OKEN Scanner

# "ఎదురుచూపులు"

కోటి ఆశల విద్యుత్కాంతులు
మదిలోని కలలపై ప్రసరించి
పంచరంగులు పులుముతుంటే
వెన్నెలను కప్పుకున్న వేసవి రాత్రుల సరిగ దారాల
సంకెళ్లతో బంధిస్తూ
ఎడబాటు వేదనలో వేగుతూ
నువ్వు వచ్చేదారికి కళ్లప్పగించాను

నువ్వు నడుస్తూ వేసే ప్రతి అడుగు క్రిందా
దారి పొడుగునా
నా చూపులను పరిచే ఉంచాను
నిన్ను ఆవరించి ఉన్న గాలి కెరటాల నిండా
నా నిట్టూర్పుల పరిమళమే అద్దాను

నువ్వొచ్చేదాకా నా ఎదురుచూపుల
తీపి జ్ఞాపకాల గాలిపటాలెగరేస్తూ
నీ కొరకు వేచి చూస్తూనే ఉంటాను.
వేచి చూస్తూనే ఉంటాను...

- షేక్. సఫియా
IInd B.A [HEP]

"తీపి జ్ఞాపకాలు"

నిశ్చలమైన నా హృదయసాగరంలోకి
అలుపెరగని ఓ తరంగమై వచ్చావు.
వస్తూ వస్తూనే... అనంతమైన అనుభూతులను తెచ్చావు.

నేత్రాలు అవే...
కానీ
చూపులే వేరు.
అధరాలు అవే...
కానీ
పలుకులే వేరు.
హృదయం అదే...
కానీ
తలపులే వేరు.

కలసి తీరం చేరేలోపే వేరే సంద్రపు ఒడ్డుని చేరావు
వస్తాను అంటే...
ఆటుపోట్లకు చెదిరిపోని సంద్రంలా నీ కోసం
ఎదురుచూస్తూనే ఉంటాను.
రాను అంటే...
నువ్వు ఇచ్చిన తీపి జ్ఞాపకాలను సముద్ర గర్భంలో
పదిలంగా దాచుకుంటాను...

Scanned with OKEN Scanner

B. Parvathi Lakshmi Tulasi
II[nd] BSC (MPCs)

# స్నేహం

మల్లె కాదు కాని
మల్లెతన్య తెల్లనిది

గులాబి కాదు. కాని
గులాబితన్య గుబాళింపు కలది

జాబిల్లి కాదు గాని
జాబిల్లంత చక్కదనం కలది.

వెన్నెల కాదు కాని,
వెన్నెలతన్యా చల్లనిది

మధువు కాదు కాని
మధువు తన్యా మధురిమ కలది

ఇంతకీ ఇవి ఎవరో తెలుసా!
ఎవరో కాదు
నిర్మలమైన, స్వచ్ఛమైన స్నేహం!

N. Anjali
IInd BSC (MPCS)

# బంధుత్వం

దేవుడు మనకు ఇచ్చిన సమస్తం ఒకరితో ఒకరికి బంధుత్వం
చేతుల్లో మెదిలిన భావనకు ఊపిరి పోస్తుంది
బంధుత్వం నడకలు నేర్పేటప్పుడు అమ్మ నాన్నలకు
ముద్దుల కొడుకుగా చిన్నమ్మ, చిన్నాన్నలకు అల్లరి
పిల్లాడుగా
తోబుట్టిన చెల్లెలికి అన్నయ్యగా, అన్నయ్యకు తమ్ముడిగా,
అప్పుడే వచ్చిన వదినకు మరిదిగా,
బోసినవ్వుల పాపాయికి బాబాయిగా,
ఇలా ఎన్నో బంధుత్వాలకు
బానిస అయిన మనస్తత్వాలకు
అయిన వారి కళ్ళల్లో కనిపించే
ఆనందాలకు అవధులు శూన్యం

3

B. Poojitha
II nd BSC (MPS)

# MOTHER

- is for the million things she gave me.
- is for the optimism in her, I find
- is for the tears she shed for me.
- is for her heart which is so kind.
- is for her eyes that glow with love.
- is for her Radiance that comes.

All these attributes make up my mother
I would not degrade her for what ever.

Scanned with OKEN Scanner

# విద్యార్థుల కుంచెల నుండి జాలువారిన

## చినుకులు.

కోయిల గానం మధురమైంది నా పలుకు విని
నెమలి నాట్యం మధురమైంది నా నడక చూసి
వెన్నెల చిన్న బోయింది నా మోమును చూసి
అందం అసూయ పడ్డది నా సౌందర్యం చూసి
కలువలు కలత చెందాయి నా కళ్ళు చూసి
చుక్కలు చిన్న బోయెను నా చెక్కిళ్ళు చూసి
ప్రకృతి పరవశించె నా పసిడి మనసు చూసి
జలపాతాలకే అసూయం నా వాలుజడ చూసి
నా సౌందర్యం చూసి నాపై ప్రేమ చూపించె
నాపై చూపించిన ప్రేమ కావ్య అంకితంగా
నాకు అంకితమై ఉండాడు.

తేనెలొలుకు కోకిల తేనె వసంతం.

G. Girisha
B. com (Genaral)
Roll no :- 7.

# friend's

F = FINE UNDERSTANDING

R = RESPONSIVE

I = INSPIRING.

E = ENJOYING.

N = NICE

D = DONATION OF LOVE

S = SINCIERE

## POWER OF FRIENDSHIP

WE DONT LIKE SUNDAY
WE DONT LIKE MONDAY
BUT WE LIKE ONE DAY
THAT IS OUR FRIENDSHIP DAY.
FLOWERS GIVES US FROGENTS,
GOD GIVES US GIFTS
BUT FRIENDS GIVE THEIR LIFE TOUS
IT IS THE POWER OF FRIENDSHIP.

P.satya sureKha
B.com [CA]
24.

Scanned with OKEN Scanner

# BEST THOUGHT

# THE BEST FOR US

| | |
|---|---|
| EST TEACHER | : EXPERIENCE |
| BEST STUDENT | : ATTEMPT |
| BEST BOOK. | : LIFE |
| BEST LESSON | : PATIENCE |
| BEST FRIEND | : ENCOURAGEMENT |
| BEST SPORT | : DUTY |
| BEST FOOD | : THOUGHT |
| BEST DRESS | : SMILE |
| BEST SHELTER | : TRUTH |
| BEST MEDICINE | : LAUGH |
| BEST HOBBY | : SERVICE |
| BEST RELATION | : LOVE |

P.V. manikanta
B. com [CA]
1.

# ముత్యాల కన్నీరు

మంచితనం ముసుగుల్లో
మమకారపు వారల్లో తేల్చుకొని
తెరచాటు మనుష్యుల్లో దాగున్నంత
కాలమే తప్పు
మారుతు తెరలు జీవితాంతం
కన్నీ కపటాలేవు
ఎదురైనా ఎంత కాలం భ్రమలో ఉంచగలం?
సబ్బు బుడగ పయ్యంటి రంగుల చిత్రాల్ని
అందుకోవాలని ఎంత చేతులు ఎగరేసినా
మనసోలు మనసు కంట నాయతి
చివరు తెలియని పిచ్చోయి ఉబికి వచ్చే
కన్నీళ్లను ఆపుకోగలం కాని
చితికిన గుండె గాయాన్ని ఎంత కాలం
దాచగలం ?
ఎంత అనారోగ్యంగా నటించినా
ఎవరూ పట్టించుకోరు మా తల్లీ !

K. kalyani
B.Sc (computer)
Roll No:- 1

Scanned with OKEN Scanner

# WINNER VS LOSER.

The winner is always part of answer

the loser is always part of problem

the winner always has a programme.

The loser always has an excuse.

the winner says "Let me doit" for you"

the loser says "That is not my job".

the winner sees an answer for every

the loser 'uses a problem for every problem.
every answer.

the winner sees a green near every sand trap.

The loser sees two or three. sand traps near-
every green.

The winner says "may be difficult but it's.
Possible.

The loser says It may be possible but
it's too difficult..

R.Deepthi
B.com [CA]
27.

Scanned with OKEN Scanner

# TRUE

My friend ship for you ... is true.
As friend like you are few
I share my feelings with you
I simply love and respect you.
As you are kind and help ful
so I want to tell you
my friend ship for you .. is true.

G. Sai
B.com [CA]
II

# గెలుపు

మంచు చినుకులతో తడిసిన మనోహరమైన మనసంటిది.
మమతానురాగాలతో నా మనసంతను తెలిసినది.
చిరునవ్వుతో చిగురించే ఆశను చూస్తూ చిరుయాండలే
నిజం చేస్తూ. విజయం నా వెంట వస్తూ.
బంధము. బాధ్యతగా సహకరించు - ఆనందాన్ని ఆప్యాయతగా
పలకరించు.

అనే నా పలుకులు నాకు చేకూర్చును గెలుపులు
నా ప్రతి గెలుపుకు మెరుపు నువ్వే,
నా ప్రతి విరుపు, కన్నీటి తలుపు నువ్వే
నిజానికి నాకు దేవుడు ఇచ్చిన వరం నువ్వే.

V. Bhuvaneswari
B. com (computer)
Roll No :- 31

# చెలి

కమ్ముకున్న కారు మబ్బుల కింద ఎగురుతున్న పక్షుల గుంపు
జడివాన వెలిసిన తరువాత స్వాగతమిస్తున్న మనసుకి ఉత్తేజంగా
కనిపించే ఇంద్రధనుస్సు

సాయం సంధ్యవేళ లో లేత కిరణాల్లోని గోరు వెచ్చని తాకిడి
చీకటి చుక్కలతో నిండి వెన్నెల చందమామ ఉన్న అందాల ఆకాశం.
పచ్చని పైర్ల మీదంచి ముత్యాల సవ్వడి చేస్తుందూ వచ్చే
చలిగాలి బంధం.

కడలి ఒడ్డున కెరటాల హోరు
పర్వతాల పైన నుండి జారిపడే జలపాతాల హోరు
వసంత ఋతువులో వనసంతా హాయిని నింపే కోయిల పాటలు
సూర్యోదయవేళ జనపదంలో వినిపించే పక్షుల కిలకిలరావాలు
పసిడి వన్నెల పైరుపై మంచు బిందువుల మౌనరాగాలు
పువ్వులపై సవ్వడి చేసే తుమ్మెదలు

ఈ ప్రకృతిలో ఇలాంటి ఎన్నో అందాలు
ఆ అందాలను చూస్తుంటే నా మనసులో ఎన్నో రాగాలు
అందరిని మరిచాను అలా చూస్తున్న క్షణాల్లో

P.v manikanta
B.com (G)
Roll No: 6.

# స్నేహం

స్నేహం మనకు దేవుడిచ్చిన గొప్పవరం.

ఈ వరం. ఎవరితో ఎప్పుడు ప్రారంభమౌ తెలియని సముద్రం లాంటి

స్నేహం జ్ఞాపకం చేస్తుంది ధైర్యం.

చేకూరుస్తుంది ఆహ్లాదం, దు చేరుస్తుంది ఆనంద సాగరం.

ఈ ఆనందాల సాగరంలో మునిగితేలటంలో స్నేహం.

మరుపురాని దృశ్యం.

అదే చెప్పలేంతలో స్నేహం తెపులేని ప్రయాణం

మంచి స్నేహం నిలుస్తుంది కలకాలం.

చెడు స్నేహం ప్రతిక్షణం సుడిగుండం.

P. Satya Surekha

B. com (computer)

Roll no :- 24

Scanned with OKEN Scanner

# రసాయన జీవితం

U. Uday
II nd BSC (MPC)

వజ్రం వలె కఠినంగా ఉండక
సిలికాన్‌లా మృదువుగా ఉండాలి
భాస్వరం వలె మండి పడక,
నైట్రోజన్‌లా నెమ్మదిగా ఉండాలి.
జడవాయువు వలె నీరసంగా కాక,
హాలోజన్‌లా చురుకుగా ఉండాలి.
నైట్రోజన్ సల్ఫైడ్‌లా ఇతరులకు తలనొప్పి కాక,
నైట్రస్ ఆక్సైడ్‌లా అందరిని నవ్వించాలి.
$H_2SO_4$ లా ఇతరులను కాల్చకుండా,
$H_2O$ లా అందరిని చల్లగా ఉండాలి.
పరిస్థితులను బట్టి పాదరసంలా ప్రవర్తిస్తూ,
సంతోషాలతో హీలియంలా తేలుతూ ఉండాలి.
సైనైడ్‌లా ప్రమాదకరముగా కాక,
ఆక్సిజన్‌లా ప్రతినిత్యం కోరబడాలి.
NaCl వలె ఉప్పగా కాక,
$C_6H_{12}O_6$ లా తియ్యగా మాట్లాడాలి.

V. Yamini
II nd BSC (MPCS)

# స్టూడెంట్

ఇష్టమున్నా లేకున్నా చేస్తారు ఇన్‌షర్ట్
కష్టమని మానేస్తే ఇన్‌సల్ట్
చేతిలో రెండే రెండు బుక్స్
అప్పుడే పడతాయనుకుంటారు అమ్మాయిల లుక్స్
కాళ్ళకు వేస్తారు పాయింట్ లెస్ షూస్
కళ్ళకు పెడతారు కూలింగ్ గ్లాసెస్
కొత్త సినిమా వచ్చిందంటే క్లాస్‌లో ఆబ్సెంట్
స్టైల్‌గా అవుతారు హాల్లో ప్రెజెంట్
క్లాసులో పెడతారు టీచర్స్‌కి నిక్‌నేమ్స్
వచ్చాయని భావిస్తారు వారికి గుడ్‌నేమ్స్
ఇదిగో మై డియర్ ఫ్రెండ్స్
మార్చుకోండి మీ కామన్‌సెన్స్

Scanned with OKEN Scanner

V. Yamini
II nd BSc (MPCs)

# స్నేహం

ఉదయించే సూర్యుడు
వికసించే పువ్వు
విరబూసిన వెన్నెల
కలసిన స్నేహం
అందంగా ఉంటాయి
ఆనందాన్నందిస్తాయి.
కానీ,
సూర్యుడు అస్తమిస్తాడు
పువ్వు వాడిపోతుంది,
వెన్నెల వెళ్లిపోతుంది.
మరి స్నేహం!
శాశ్వతంగా నిలిచి ఉంటుంది.

Scanned with OKEN Scanner

V. Rushmitha
II nd BSC (MPCS)

...ర్థం లేని ప్రేమ చూపిస్తుంది
...షం లేని ఆప్యాయత కురిపిస్తుంది
...ంటికి రెప్పలా మనల్ని కాపాడుతుంది.

...లా చెబుతూ పోతే నిజంగా అమ్మ అనే పదం వెను...
...ంతరార్థం వర్ణనాతీతం
...ంత చెప్పినా తరగనిది
...ంత రాసినా మిగిలేది అమ్మ గొప్పతనం.

# అమ్మ

V. Rushmitha
II nd BSc (MPCS)

అమ్మ.....
అద్భుతమైన పదం
అపురూపమైన కావ్యం
అందమైన ఈ పదం వెనుక
అంతరార్థం వర్ణనాతీతం
రక్తాన్ని పంచి ప్రేగును తెంచి జన్మనిస్తుంది
ఏడిస్తే తను అల్లాడిపోతుంది.
ఒడిలో చేర్చుకుంటుంది
లాలిపాట పాడుతూ
గోరు ముద్దలు తినిపిస్తూ
చందమామ కథలతో నిద్రపుచ్చుతుంది

మంచి చెడులు నేర్పించి
తప్పొప్పులు తెలియజేసి
మనకొక ఆశయాన్ని ఏర్పరుస్తుంది
ఆ ఆశయసాధన వైపు మనల్ని నడిపిస్తుంది

B. Poojitha
II nd BSC (MPCS)

# WHAT IS LIFE

e is like an "Arithmatic"
e friends are added
e substracted, Joy multiplied,
ies sorrows are devided.

Life is also like "chemistry"
Evaporates your sorrows
Filters our troubles and we
can get crystals of happiness

e is lika "Tempest"
ey it is a mid summer night dream
o it is comedy of errors.
, "live" it as you "like" it.

Life is "pleasure"
Great it with a smile
Love is a treasure
keep it all the time
count your life by smiles
No tears
As life is a game play it and
it is a challenge accept it.

B.Leela Nagamani
IInd BSC (MPC)

# స్నేహం

స్నేహం మనసు పొంగిపోయిన గొప్పవరం.

ఆ వరం ఎవరికైనా ఎక్కడ ప్రారంభమౌనో తెలియని సముద్ర తీరం

స్నేహం జ్ఞాపకం చూస్తుంది ప్రేమను.

చిగురిస్తుంది. విజయం. పరిమళిస్తుంది ఆనంద సాగరం.

ఆ ఆనందాల సాగరంలో మంచివారికి స్నేహం.

మరపురాని వ్యక్తిత్వం.

కొన్ని పద్ధతులలో స్నేహం తెల్పలేని ప్రయాణం.

మంచి స్నేహం నిలుస్తుంది. కలకాలం,

మన స్నేహం ప్రతిక్షణం పదిలం.

# జ్ఞాపకం

B. leela nagamani
II nd BSc (MPCs)

...కాలంలోకి వెళ్ళిపోయిన సమయంబలి- జ్ఞాపకం.

...పకం జ్ఞాపకానికి ఒక నిర్వచనం.

...ని చెంత ఉన్నవారికైనా, నీ చెంత ఉన్నవని చెప్పుకోలేని.
వారితో గడిపిన మధుర జ్ఞాపకం.

...జీవితంలో స్నేహితుల మధ్య ఆనందంగా సాగుతుంది- జ్ఞాపకం.

...ప్రేమికులు రథ సారథిగా నడుస్తుంది- జ్ఞాపకం.

...ప్పినంత చెలిమితోనూ కలిపిన వాళ్ళలో మరువలేనంత జ్ఞాపకం.

...పెరిగి పెద్దయ్యాక తల్లిదండ్రులు చేసిన- త్యాగమంత జ్ఞాపకం.

ప్రతి మనిషికి మరుపు లేని - జ్ఞాపకం.

ప్రతి మనిషికి జ్ఞాపకాలే - నావలెం.

B. Leela Nagamani
II^nd BSc (MPCs)

# ఆదర్శ మూర్తి.

కళ్ళల్లోని కరుణ - గుండెల్లోని అభిమానం
మాటల్లో లేదు మలినం - ఆమె వెంటే ఉంటుంది
చెదు హసనం.

చూసా ప్రతి రోజు ప్రగతివైపు బాట.
వలెనే ప్రతిమాట మన జీవితానికి పూలబాట.
చూసా ప్రతి మనిషి ఆమెన మమతల తోరణం
లేదు ఆమెకు వేరేమైన ఆభరణం.
చదువుకోసం వచ్చిన వారికి ఆమెన దైవం.
సహాయం కోసం వచ్చిన వారికి ఆమెన దైవ్యం.

వివాహబంధం ఆమెకు తెచ్చిపెట్టిన వరం.
ఆ దానం పొందితే లేరెవరు జ్ఞానానికి మారం.

ఆమె ప్రతి రోజు మనకు ఆదర్శం.
ఆమెతో కాలంతో మనకు జీవితాంతం.

# ఎదురు చూపు

N. Anjali
II nd BSc (MPCs)

వాడు ఎదురు చూస్తాడు గుప్పెడు మెతుకుల కోసం

...డు ఎదురు చూస్తాడు లక్షల ఆస్తి కోసం

...ర్థి ఎదురు చూస్తాడు మంచి మార్కుల కోసం

...ద్యోగి ఎదురు చూస్తాడు ప్రభుత్వ ఉద్యోగం కోసం

...ద్యోగి ఎదురు చూస్తాడు నెలవారి జీతం కోసం

...కీయ నాయకుడు ఎదురు చూస్తాడు.
మళ్ళీ పదవి కోసం

...మన కాలేజీ ఎదురు చూస్తుంది. NAAC గుర్తింపు కోసం.

B. poojitha
II nd BSC (MPCS)

# THREE

Control These Three
Tongue ; Anger ; Affection.

Keep up these three
Promise ; friendship ; Affection.

Gaurd These three
word ; character ; work.

Shun these three
Laziness ; Lies, Gossip.

Respect these three
old age ; Culture ; Law.

Love these three
Hardwork ; Sanctity ; Sinciarity.

worship these three
Beauty ; Intelligent ; Good Behaviour.

practice these three.
politeness ; Boldness ; & Compassion.

Scanned with OKEN Scanner

B. Parvathi Lakshmi Tulasi
IInd BSc (MPCS)

# అమ్మ

నవ మాసాలు మోసి
నాలుగు యుగ బంధాలు దిద్ది
మనిషిగా తీర్చిదిద్దే అమ్మ
కష్టం తెలిగినప్పుడు, కడుపులో ఆనందం తెలిగినప్పుడు
అరచేతిలో పెట్టి నెట్టుతుంది వెన్నెలట్టి
అట్టి అమ్మ మనసు అమృతం
అమ్మనోట లాలిపాట - ఆనందాలకు పూలబాట
అమ్మ నేర్పే ప్రతి అడుగు - బంధుమిత్రులకు బిదారు
మాతృమూర్తిపై మమకారం - ఎన్నో విజయాలకు జోతారు
అమ్మ అర్థం చేసుకుంటే బతుకంతా సంతోషం
లేకుంటే ప్రతియుగం విచారం.

N. Uday
IInd BSC (MPC)

# అంతరంగాలు

తెలియని ఎన్నో కోణాలు
మన హృదయాంతరంగాలు
స్పందించేందుకు, కదిలించేందుకు
కరిగించేందుకు
దాని మించి ఇక వేరేమి ఎందుకు?
చరిత్ర చదరంగాన్ని తిరగేస్తే
అంతా అంతరంగాల కదలికే
భావించేది ఊహించేది
శాసించేది, పాలించేది
అదే!
అంతులేని
తరంగాల అంతరంగాలు.

B. pavathi lakshmi Tulai
II nd BSC (MPCs)

# ప్రేమ

సూర్య చంద్రులు ఈ జగతికి వెలుగు
నువ్వు నా జీవితానికి వెలుగు

కనులు తెరిస్తే నీ జ్ఞాపకాలు
కనులు మూస్తే నీ కలలు

సఫలమైనా, విఫలమైనా
చిరకాలం నిలిచిపోయే

కమనీయ కావ్యము ప్రేమ.

బి. పర్వతి లక్ష్మి తులసి
II బి.ఎస్.సి

# నువ్వు నేను

…ు చూసిన మొదటి క్షణం
…చ్చ్యాపోయానన్నది నిజం!
…మాలు దిద్దిన క్షణం
…కింది నా చేతితలం!

నీ ఆలయాన్ని చూసిన మొదటి క్షణం
నేను భయపడ్డానన్నది నిజం నిజం
నీలాగ ఉన్నది అంతర్యమైన ధనం
అది తెలుసుకోలేనిది నా చిన్నతనం!

…డు కాలంతో పాటు మారింది తరం
…నితో పాటు మారింది మా అంతరం
నీలో కొంత భాగాన్ని చేసుకున్నా కైవసం
అయినా రాలేదు నాకు ఆయాసం!

అనుకున్నాను నిన్ను చేయగలనని సొంతం
కానీ తెలుసుకున్నాను నీకు లేదని అంతం!

నీవు ……………… విద్యావు
నేను ……………… విద్యార్థిని.

B. parvathi lakshmi tulasi
BSC II nd

# స్త్రీ

ధరిత్రిలోని గర్వం, సీతలోని శాంతం, కలిగిన స్త్రీ నీకు వందనం
నవ్వే ఉండే గృహం స్త్రీ స్వరూపాలకు నిదర్శనం.
అమ్మగారింట అల్లరి చేస్తూ నవ్వుల సవ్వడితో సంచరిస్తూ
ముద్దు మాటలతో పలకరిస్తూ సాగె నీ జీవనం
అప్పగింతలతో మారుతుంది నీ పయనం.
పెళ్ళి అనంతరం జీవితాంతం మరో ఇంట దీపమౌతావు.
నీ వెలుగును అందరికీ పంచుతావు.
కష్టాలను తమలోనే భరిస్తావు
సంతోషాన్ని సమం చేస్తావు.
పురిటి నొప్పులతో పులకరిస్తావు. ప్రాణానికి తెగిస్తావు
మరొకరికి జీవం పోస్తావు.
ఇన్ని విధాలుగా సాగె నీ పయనం
ఏమని అనుతావు ఏ నిముషం
అందుకే ఋణపడి ఉన్నాం మేమందరం